# అమరావతి కథలు

సత్యం శంకరమంచి



## కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా నభవతి

తెల్లవారే సరికి పూళ్ళో నిప్పులు పోసి నట్లయింది. జనం తల్లడిల్లిపోయారు. ఎక్కడి పన్లు అక్కడ ఆగిపోయాయి. గొల్లున గోలపెడ్తూ గుళ్ళోకి పరుగెత్తు కొచ్చారు.

రాత్రి ఓ దొంగ అమ్మవారి మెళ్ళో మంగళ సూత్రం ఎత్తుకుపోయాడు!

దేవి విగ్రహం చూసి కళ్ళనీళ్ళు బెట్టుకుంటు న్నారు జనం. మంగళ సూత్రంలేని అమ్మ వారి బోసిమెడ చూడలేక గడపమీద తలలు బాదుకుంటున్నారు.

తాళాలెట్లా తీశాడు!

గర్భ గుడిలో అడుగెట్లా పెట్టాడు!

తల్లి మెళ్ళో చెయ్యేసి సూత్రాలెలా లాక్కున్నాడు! వాడి చేతులు విరిగి ఎందుకు పడిపోలేదు? వాడి తల వెయ్యి వక్కలై ఎందుకు పగలలేదు! ఏమైతేనేమి! ఏమి కాకపోతేనేమి? అమ్మ మంగళసూత్రం పోయింది.

అపరాధం క్షమించు తల్లీ అంటూ లెంపలేసుకుంటూ దాడ పోస్తున్నారు.

జమ్మిచెట్టుకింద గంగయ్య జపం చేసు కుంటున్నాడేగాని, మనసు మనసులో లేదు. అటన్ని జనం ఎవరూ పట్టించుకోరు. ఎంత ఎంత వచ్చినా అక్కణ్ణించి లేవడు. పిల్లలు ఆటల్లో అతని చుట్టూ చప్పట్లు కొడ్తూ పరుగులెత్తినా అతను కిమ్మనడు. కాని ఇవ్వాళ గంగయ్యకి జపం సాగటంలేదు. చిత్తం నిలవటంలేదు. లోకంలో దుష్ట శిక్షణ చేస్తానని కంకణం కట్టుకున్నావే, ఆనాడు నీ భక్తుడు 'రక్షించు దొరా!' అని పిలిస్తేచాలు శంఖు చక్రాలుకూడా వొదిలేసి పరుగు పరుగున వెళ్ళి కాపాడావే! ఆ అనంత శక్తివి, సర్వవ్యాప్తివి నీ మంగళ సూత్రాలు నువ్వే రక్షించుకోలేక పోయావా అమ్మా!

గంగయ్య కళ్ళవెంట కన్నీరు ధార లౌతోంది.

జనం గుస గుసలుగా భయం భయంగా అనుకుంటున్నారు. "పూరి కేదో అరిష్టం వచ్చింది" ఇది లోకానికే ముప్పు!

దేవుడిమీదా, దయ్యంమీదా నమ్మకంలేని సోమయ్య అంటున్నాడు. "నేం చెప్తే విన్రామీరు. రాయికీ రప్పకీ, మొక్కుతం డిరా! అమ్మ అనుకొని బొమ్మని కొలుస్తు న్నార్రా మీరు! బతికున్న మనిషిని నమ్మం డిరా!"

"ఆ బతికున్న మనిషే కదయ్యా తల్లి గొంతుకోసింది" అని ఇంకెవరో సమాధానం చెప్పారు.

జమ్మిచెట్టుకింద గంగయ్యకి సమ న్వయం కుదరటంలేదు. అప్పుడూ! దేవుడు తనకై తనకు ఏనాడూ ఏమీ చేసుకోలేదు గదా! తనకు చేసుకుంటే పద్మాలుగేళ్ళ అడవులుపట్టి ఎందుకు పోతాడు? బోయ వాడి బాణానికి ఎందుకు పడిపోతాడు?

పూరు పెద్దలొచ్చారు.

'చూస్తూ పూరుకుంటే ఏం లాభం? సంప్రోక్షణచేసి కొత్త మంగళ సూత్రాలు తెప్పించండి' అంటున్నారు.

'కొత్త మంగళసూత్రాలు' అనే మాట వింటేనే వెన్నెముక జలదరించింది గంగయ్యకి. గుండె కరిగిపోతోంది. జమ్మి కదలటంలేదు. మారేడు ఉలకటంలేదు. గాలి స్తంభించింది. అంత దేవాలయం శూన్యమైపోయి శిఖరాలు, గోపురాలు ఏవీ కన్పించటంలేదు.

"అయినా తల్లికి ఇవన్నీ నీవు చేసు కున్న అలంకారాలు కావా? ఈ వెండి పాదాలు, వెండిచేతులు, మంగళ సూత్రాలు నీ తృప్తికోసం అలంకరించావేకాని ఆవిడ కవసరం లేదే...."

కావచ్చు. ఇదేదో సమాధానం చెప్పు కోడం కోసంలా ఉంది. పిరికితనంగా కూడా ఉన్నట్టుంది.

మళ్ళీ గంగయ్య లోపలినుంచి వాణి "ఇది నాకు పరీక్షకాదురా! మీకు....నన్ను నమ్మిన మీకు పరీక్ష. దొంగలు వస్తా, దోచుకున్నా మీరు నన్ను నమ్మారా లేదా అని మీకు పరీక్ష."

"నిజమేనమ్మా! నాకే పరీక్ష. మరి నా ప్రశ్నకి జవాబు దొరికితేగదా నేను పరీక్ష నెగ్గేది" అనుకున్నాడు గంగయ్య.

గంగయ్య శరీరం కాలిపోతోంది. కళ్లు నిప్పులయిపోతున్నాయి. వొళ్ళు మసి అవు తోంది. తన పూపిరి ఉన్నట్టుండి ఆగిపోయి నట్లయింది.

హఠాత్తుగా చల్లగా వీచింది. మారేడు వాసన గప్పుమంది. జమ్మి రెపరెపలా డింది. గంగయ్య నవ్వుతూ కళ్ళు తెరిచాడు.

లోపల అనిపించింది పైకి అనుకు న్నాడు. 'కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా నభవతి' 'కలుగుగాక కుపుత్రకుడు కల్గదుగాదె కుమాత ఎన్నడున్' తల్లీ! ఆ దొంగ కూడా నీ బిడ్డడే కాదా! కొడుకు చెడ్డవాడైతే తల్లి మహిమేమి తగ్గుతుంది?'

చెంగున లేచి అమ్మవారి దగ్గరకొచ్చాడు. తల్లి ముఖం మీద పసుపు మెరుస్తునే వుంది. పెదవులు నవ్వు చిందిస్తూనే వున్నాయి. ★

